# సింగరేణిలో వేతనం ఆగదు..



భూపాలపల్లి రూరల్: పరిసరాలు శుభ్రం చేస్తున్న అధికారులు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 2: వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాస రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుంచి 31వ తేదీ వరకు స్వచ్ఛతా 3.0ను సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా సోమవారం కేటీకే ఓసీ-2 గనిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏరియా జీఎం శ్రీనివాస రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛతా పక్వాడా ప్రతిజ్ఞ ను అధికారులతో కలిసి జీఎం చేశారు. కేటీకే ఓసీ-2 గని ప్రాంతంలో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ ప్రతి రోజు పని ప్రదేశాల్లో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని అన్నారు. ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఎస్వోటూ జీఎం వెంకటయ్య, ప్రాజెక్ట్ అధికారి వెంకట రామి రెడ్డి, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

- కోలిండియాతో సంబంధం లేదు
- చెల్లించేందుకే యాజమాన్యం అంగీకారం
- కార్మికులు ఆందోళన చెందాల్సిన పని లేదు
- టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్


మాట్లాడుతున్న అధ్యక్షుడు వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య

శ్రీరాంపూర్, అక్టోబర్ 2: కోర్టు ఆదేశాలతో కోలిండియాలో నిలిచి పోయిన వేతనాలతో సింగరేణి కార్మికులకు సంబంధం లేదని, ఇక్కడ ఈ నెల 3నే వేతనాలు చెల్లించేందుకు సీఎండీ శ్రీధర్, డైరెక్టర్ (పా, ఫైనాన్స్) బలరాం అంగీకరించారని గుర్తింపు కార్మిక సంఘం, టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రా వ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. సోమవారం సీఅండ్ఎండీని కలిసి కార్మికుల వేతనాలు ఆపవద్దని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. దీంతో కార్మికులకు వేతనాల చెల్లింపునకు హామీ ఇచ్చారని చెప్పారు. కోలిండియాలో అధికారుల సంఘం ప్రతినిధులు కార్మికుల 11వ వేతన ఒప్పందంలో వేతనాలు డీపీఏ గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా పెంచారని కోర్టుకు వెళ్లడంతో, జబల్‌పూర్ హైకోర్టు పెరిగిన వేతనాలు అమలు చేయరాదని తీర్పు ఇచ్చిందని చెప్పారు. దీంతో కోలిండియాలో వేతనాలు నిలిపి వేస్తున్నట్లు సర్క్యులర్ జారీ చేశారని చెప్పారు. సింగరేణిలో శాప్‌లో కూడా కార్మికుల వేతనాల పే స్లిప్ వెల్లడి కాని విషయంపై కూడా యాజమాన్యాన్ని కలిసినట్లు చెప్పారు. దీంతో వెంటనే వేతనాలు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పారని తెలిపారు. వేతనాలపై కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కొత్త వేతనాలు యథావిధిగా చెల్లిస్తారని తెలిపారు. ఇందుకు యాజమాన్యం అంగీకరించడం పై కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ అనుభవం ఉందని చెప్పుకు నే జాతీయ కార్మిక సంఘాల నాయకులు అవగాహనా రాహిత్యంతో చేసుకున్న ఒప్పందాల వల్లే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని ఆరోపించారు. కార్మికులు జాతీయ కార్మిక సం ఘాల నాయకుల విధానాలు అర్థం చేసుకోవాలని కోరారు. టీబీజీకేఎస్, కేసీఆర్ కార్మికులకు అండగా ఉంటున్నారని చెప్పారు. కార్మికులకు వేతనాలు యథావిధిగా చెల్లించేలా కృషి చేసిన తమ గౌరవ అధ్యక్షురాలు కవితకు కృతజ్ఞతలు తెలిపారు. టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య, మల్లారెడ్డి, కేంద్ర చర్చల ప్రతినిధి ఏ నుగు రవీందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి పానగంటి సత్తయ్య, భూపతి అశోక్ ఉన్నారు.

# మోదీవి మోసపూరిత వాగ్దానాలు

- గిరిజనుల ఓట్ల కోసం నాటకాలు
- చిత్తశుద్ధి ఉంటే సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయహోదా ఇవ్వాలి
- పదేండ్లు మా బిడ్డలను మోసం చేశారు..
- ప్రధానిపై రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ ఫైర్
- కేంద్రం కుట్రలను మేధావులు తిప్పికొట్టాలి...
- అన్నివర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం
- స్వరాష్ట్రంలో కులవృత్తులకు చేయూత
- బీసీబంధు పథకం దేశంలో ఎక్కడా లేదు..
- కొత్తగూడ, గంగారం బీసీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనానికి శంకుస్థాపన


జిల్లా కేంద్రంలోని కురవి రోడ్డులో గిరిజన భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సత్యవతి

మహబూబాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ) : గిరిజనుల ఓట్ల కోసమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ గిరిజన యూనివర్సిటీ ప్రకటనపై నిప్పులు చెరిగారు. 10 ఏండ్ల క్రితం విభజన హామీలో పేర్కొన్న గిరిజనుల హక్కైన గిరిజన యూనివర్సిటీని తొక్కిపట్టి గిరిజన బిడ్డలకు తీరని అన్యాయం చేసింది మీరు కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్లతో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులకు, రూ.2కోట్లతో బంజారా భవన్‌కు శంకుస్థాపన చేశారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జింక విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బీసీ బంధు పథకానికి ఎంపికైన కొత్తగూడ, గంగారం మండలాల లబ్ధిదారులు 33 మందికి చెక్కులు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ... అన్నివర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు చేయూతనిస్తున్నారని, బీసీబంధు కింద రూ.లక్ష సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యంతో కులవృత్తులు కనుమరుగయ్యాయని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ వాటి జీవం పోశారని తెలిపారు. బీసీబంధు పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. నియోజకవర్గంలో 300 మందికి ఆర్థిక సాయాన్ని అందజేస్తామని ప్రకటించారు. కుల వృత్తులకు అవసరమైన ముడి సామగ్రి కొనుగోలుకు వినియోగించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు.

గిరిజనులను మరోసారి ఓటు బ్యాంకుగానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గుర్తించిందని మంత్రి సత్యవతి దుయ్యబట్టారు. 10 ఏండ్ల క్రితం 2014 విభజన హామీ చట్టం ప్రకారం అప్పుడే యూనివర్సిటీ ఇచ్చి ఉంటే మా బిడ్డలు బాగుపడేవారు కాదా అని నిలదీశారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని చట్టం చేసిన సమయంలో ప్రధాని నరేంద్రమోదీ ఒక సభ్యుడు కూడా కాదన్నారు. 10 సంవత్సరాల క్రితం ప్రకటించిన విభజన హామీ చట్టాన్ని తొక్కిపట్టి గిరిజనులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు గిరిజనుల ఓట్ల కోసం ప్రధాని చేస్తున్న మోసపూరిత కుట్రలను గిరిజన మేధావులు, యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. 2014 నుంచి 2018 వరకు అనేకసార్లు కేంద్ర అధికారుల బృందం ఇక్కడి ప్రాంతాలను పరిశీలించిందన్నారు. ములుగు జిల్లా జాకారంలో 335 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందనే విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని ఒప్పందాలు చేసుకున్నప్పటికీ గిరిజన యూనివర్సిటీ ఇవ్వకుండా తొక్కిపెట్టిందన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎకరం భూమిని కేటాయించకున్నా గిరిజన యూనివర్సిటీని మూడేళ్ల క్రితమే కేటాయించి, తెలంగాణపై అక్కసును వెళ్లగక్కారని మండిపడ్డారు. నిజంగా కేంద్ర ప్రభుత్వానికి గిరిజనులపై చిత్తశుద్ధి ఉంటే సమ్మక్క- సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు నయా పైసా ఇవ్వలేదన్నారు. జనాభా దా మాషా ప్రకారం గిరిజన రిజర్వేషన్ పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన పంపితే ఇప్పటికీ అతీగతీ లేదన్నారు. గిరిజనులపై బీజేపీకి ప్రేమ లేదనడానికి ఇవన్నీ నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్ గిరిజనులపై ప్రేమతో గిరిజన రిజర్వేషన్ 6 శాతం నుంచి 10శాతానికి పెంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల వేళ బీజేపీ చేస్తున్న కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ డేవిడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి


గోదావరిఖని: చెత్తను శుభ్రం చేస్తున్న కార్మికులు

రెబ్బెన, అక్టోబర్ 2: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో ఉన్న తెలంగాణభవన్‌లో సోమవారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జాతిపి త మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూ లమాల వేసి నివాళులర్పించిన అనంతరం దే శానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, జీఎం కమిటీ సభ్యుడు మారిన వెంకటేశ్, కమిటీ స భ్యుడు యుగేంధర్, మహేశ్, ఓరం కిరణ్, సాగర్, దస్తగిరి, దుంపల బాపు, ఉన్నారు.

### ఆర్జీ-1 ఏరియాలో..

గోదావరిఖని, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పరిసరాల పరిశుభ్రత, స్క్రాప్ డిస్పోజల్, క్లియరింగ్ పెండింగ్ ఫైల్స్ ఇన్ ఆఫీస్ కా ర్యక్రమం నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై జీడీకే-2, 2ఏ, 5లో ప్రారంభించారు. పని ప్రదేశాలు శుభ్రంగా ఉం చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీ వో చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, మేనేజ ర్ అనిల్ గబలె, శ్రీనివాస్, అన్ని కార్మిక సం ఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే పట్టాలు

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, అక్టోబర్ 2: సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పరుచుకున్న వారికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టాలు అందుతున్నాయని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండు వార్డులకు చెందిన 70 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సోమవారం పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు సింగరేణి పట్టాల విషయం పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో సింగరేణి స్థలాల్లో పట్టాలు మంజూరవుతున్నాయని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.